

ఇన్నాళ్లుగా తపస్సు చేసిన మనస్సుకు

చిరుదివ్వెలా దేవుడిచ్చిన ఓ వరం

అలుపెరిగి, అలసిపోయిన నాకు

ఆనందం పంచుతున్న ఓ ఆత్మీయ స్వరం

అతికష్టంగా కడలిని ఈదుతున్న నాకు

అగుపించిన ఓ అందాల ద్వీపం

ఎడారిలో ఓడ లా సాగుతున్న నాకు

కనిపించిన ఓ సుందర కుసుమం

తీపి గురుతులు కరిగి ఒంటరినైన నాకు

కళ్ల ముందు కనపడ్డ ఓ కమ్మని కావ్యం

మౌనసరస్సు లో మెదులుతున్న మనస్సుకు

ఆహ్లాదం పంచేందుకు వచ్చిన ఓ చిరు దరహాసం

దారి తప్పి చిమ్మ చీకటి లో పట్టుబడ్డ నాకు

వెలుగు చూపిన ఓ కాంతి కిరణం

బంగారం లాంటి పలుకుతో మా వాడి పిలుపు "నాన్న" కు

విసిగిన హృదయం చూపించింది ఓ సూర్యోదయం

N M ప్రకాశ మూర్తి, గుడిపాల, చిత్తూరు